


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 03-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 20 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నిరుద్యోగులకు వరం
# యువనేస్తం



- ముఖ్యమంత్రి యువనేస్తం ప్రారంభం
- అర్హులందరికి వర్తింపజేస్తాం
- ఇది ఎన్నికల పథకం కాదు
- స్థానికులకే మెజారిటీ ఉద్యోగాలు
- సానుకూల దృక్పథంతో ఏదైనా సాధ్యమే
- నేను నిత్య విద్యార్థిని..ఇప్పటికీ నేర్చుకుంటున్నా
- అప్రెంటిస్‌షిప్ సమయంలో రూ.1500 ప్రోత్సాహకం
- 400 మంది లబ్ధిదారులతో ముఖాముఖి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: దేశానికి ఎనలేని సేవలందించిన మహానేతలు గాంధీజీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జన్మించిన రోజున ముఖ్యమంత్రి యువనేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతిలోని ప్రజావేదిక హాలులో యువనేస్తం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 13 జిల్లాల నుంచి వచ్చిన 400 మంది లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే యువతరం ఎక్కువగా ఉన్న దేశం మనదేనని తెలిపారు. అర్హులైన యువత ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే వారి ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించి పథకాన్ని వర్తింపచేస్తారని తెలిపారు. ఈ పథకానికి 6.15లక్షల మంది నమోదు చేసుకోగా... వెరిఫికేషన్ తర్వాత సుమారు 2.15లక్షల మంది అర్హత సాధించినట్లు తెలిపారు. వీరి బ్యాంక్ అకౌంట్‌కు ప్రయోగాత్మకంగా రూపాయి జమ చేశామని.. మిగిలిన రూ.999 త్వరలో జమ అవుతుందని చెప్పారు. గతంలో ఇలాంటి పథకాలు కొన్నిచోట్ల ప్రారంభించినా విఫలమయ్యాయని.. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని పకడ్బందీగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**ముఖ్యమంత్రి యువనేస్తంపై సమీక్ష నిర్వహించిన సీఎం**

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అర్హత పొంది చివరలో నమోదు బటన్ క్లిక్ చేయని 20వేల మందికి కూడా నిరుద్యోగ భృతి అందేలా నిబంధనల్లో సడలింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. భృతిని బుధవారంలోగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని సీఎం ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే యువనేస్తం తరువాయి 2లో..

# విద్వేషాలే దేశ విభజనకు కారణం

**గాంధీ మార్గంతో శాశ్వత పరిష్కారం - ప్రధాని నరేంద్ర మోదీ**
**జాతిపితకు ప్రముఖుల నివాళి**



న్యూదిల్లీ: ఉగ్రవాదం, తీవ్రవాదం, అనాలోచితంగా వ్యాప్తి చెందుతున్న విద్వేషాలు దేశ విభజనకు కారణమవుతాయని, మహాత్మా గాంధీ సూచించిన అహింస సూత్రానికి మానవాళిని ఏకం చేసే శక్తి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గాంధీజీ విధానాలు పాటించడం 21వ శతాబ్దంలో తప్పనిసరి అని, ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు అవి పరిష్కార మార్గాలని ఆయన పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మోదీ తన బ్లాగ్‌లో ఆయనను గుర్తు చేసుకుంటూ పలు విషయాలను ప్రస్తావించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, విద్వేషాలు... దేశాలను, సమాజాలను విభజిస్తున్నాయి. గాంధీజీ అహింస విధానమే దానికి చక్కని పరిష్కారాన్ని చూపెడుతుంది. సమాజంలో సమానత్వం రావాలని, అందరూ ఆత్మగౌరవంతో జీవించాలని, సాధికారత సాధించాలని కోరుకునే తరువాయి 2లో..





# కిసాన్ క్రాంతి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



- వేలాది మంది రైతులపై జల ఫిరంగులు ప్రయోగం
- రణరంగాన్ని తలపిస్తున్న ఘజియాబాద్ పరిసరాలు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోకి ప్రవేశించకుండా దాదాపు 30వేల మంది రైతులను పోలీసుల బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. పది రోజులుగా మహా పాదయాత్ర చేపట్టి దిల్లీకి చేరుకున్న రైతులను పోలీసులు అడ్డుకోవడంతో వారు ఆందోళన చేస్తున్నారు. రైతులను అడ్డుకునేందుకు పోలీసులు భాష్పవాయువు, జలఫిరంగులను ఉపయోగిస్తున్నారు. దీంతో భారతీయ కిసాన్ యూనియన్‌కు చెందిన వేలాది మంది రైతులు దిల్లీ- ఉత్తరప్రదేశ్ సరిహద్దులో రోడ్లపై వేచి చూస్తున్నారు. అయితే తరువాయి 2లో..

**ఏపీలో మారుతున్న సమీకరణాలు**



# బాబును గెలవనీయను జగన్ గెలిచే ప్రసక్తి లేదు

## జనసేనాని పవన్ కళ్యాణ్

ఏలూరు: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం తమ ఇంటి ఇలవేల్పు అయిన ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. జంగారెడ్డిగూడెంలో బసచేసిన జనసేనాని ఉదయం గుర్వాయగూడంలోని మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆంజనేయస్వామి తనకు ఎంతో ఇష్టమైన దేవుడు అని, తమ కుటుంబానికి ఇలవేల్పు అని పవన్ చెప్పారు. ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం తరువాయి 2లో..



# సంకల్పమే బలం... సాహసమే జయం

**దారిపొడుగునా..... అభినందనలు... అభివాదాలు**

విజయనగరం : మేం సంకల్పించాం. మీరు ఆశీర్వదించారు. మాకు మీరే బలం. ఈ సమాజంలో పెరిగిపోతున్న అవినీతి బంధుప్రీతి... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్లక్ష్య వైఖరి నా పాదయాత్రలో ప్రజలు చెబుతూనే ఉన్నారు. ఎందరి కళ్ళల్లోనే నిరాశ చూశాను. వారి హృదయ ఆవేదన విన్నాను. అందుకే మీకోసం కదిలి వచ్చాను. మీ వాడిగా ఆశీర్వదించి మమ్మల్ని ముందుకు నడపండి. మన రాజ్యం మనం తెచ్చుకుందాం అంటూ ప్రజలకు భరోసా ఇస్తూ మంగళవారం సంకల్ప యాత్రను కొనసాగించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.యస్.జగన్మోహనరెడ్డి ముందుగా విజయనగరం శాదీ కళ్యాణ మండపం నుంచి బయలు దేరి కుమ్మరి వీధి మీదుగా కదిలారు. దారిపొడుగునా ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. అభినందిస్తున్నారు. వారికి ప్రతినమస్కారం చేస్తూ నెల్లిమర్ల మండలం జర్జాపుపేట, తరువాయి 2లో..

**గాంధీ వేషధారణలో 5,149 మంది విద్యార్థులు**
## నల్గొండలో గిన్నిస్ రికార్డు
వార్త 2లో..

# నిరుద్యోగ యువతకు భరోసా



**ముఖ్యమంత్రి యువ నేస్తం**
**రాష్ట్రంలో 1,83,585 మంది.. విశాఖలో 14,398 మంది**
**నిరుద్యోగ భృతికి అర్హులుగా గుర్తింపు**

విశాఖపట్నం: నిరుద్యోగ భృతితోపాటు వృత్తి నైపుణ్య శిక్షణను అందించడం ద్వారా నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడేందుకు అమలు చేస్తున్న యువ నేస్తం పథకాన్ని అర్హులు అంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 105వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి యువ నేస్తం పథకాన్ని మంగళవారం జిల్లాలో ఆయన ప్రారంభించారు. పీఎం పాలెం వైజాగ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి అర్హులుగా గుర్తించిన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల 17 వేల కోట్ల లోటు బడ్జెట్ సమస్యను ప్రభుత్వం ఎదుర్కొంటున్నప్పటికీ దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలు చేయడం తరువాయి 2లో..



# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

## కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం : మహనీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కోట జంక్షన్ నుండి కన్యకాపరమేశ్వరి కోవెల వరకు శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటజంక్షన్ వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. కోట జంక్షన్ నుండి ప్రారంభమైన ర్యాలీ మూడులాంతర్ల జంక్షన్, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి కోవెల వరకు జరిగింది. కన్యకాపరమేశ్వరి కోవెల వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ముగించారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ మహనీయుల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతీఒక్కరూ సమాజ అభివృద్ధికి తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా పట్టణంలో శాంతిర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. మహనీ యులు సూచించిన విధంగా నడుచుకుంటూ, పెద్దలను గౌరవిస్తూ ప్రతీఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, ఎమ్మెల్యేలు మీసాల గీత, మృణాళిని, కె.ఎ.నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీలు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి శోభాహైమావతి, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, పలువురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్ముని మార్గం అందరికీ అనుసరణీయం

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక బాబామెట్ట గాంధీ పార్కునందు మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అహింసనే ఆయుదంగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన గాంధీజీని ప్రతీ ఒక్కరూ స్మరించుకుంటూ ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. ప్రజాసేవకే అంకితమైన మహాత్ముని మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. గాంధీజీ ఆశయాలను నిజం చేసేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, బాబామెట్ట కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

## నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్మూర్తి



గొలుగొండ : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమౌతుందని నర్సీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త రుత్తల శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఇందిరామ్మ రాజ్యం ఇంటింటికి సౌభాగ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా వస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం తెచ్చుకుంటుందన్నారు.గొలుగొండ మండలానికి జక్కు శ్రీనువాసురావును అధ్యక్షుడుగా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమోదం మేరకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం, మండలం పార్టీ అధ్యక్షుడు గున్నబాబు, నర్సీపట్నం నుంచి సిద్దా, రమణ, మాకవరపాలెం మండలం గోవిందరావు, ఏఎల్‌పురం కాంగ్రెస్ నాయకులు చింతల రామూర్తినాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.



*జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దక్షిణ నియోజకవర్గంలోని 28 వార్డ్ అల్లిపురం గాంధీ విగ్రహం వద్ద మహాత్మునికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైయస్ఆర్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, మైనారిటీ సెల్ నాయకుడు షరీఫ్ , 28వార్డ్ అధ్యక్షుడు రంది గోపాలకృష్ణ, వార్డ్ నాయకులు వైఎస్ఆర్ సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.*

# ఇక పోలియో రహిత సమాజానికి కృషి : రోటరీ గవర్నర్

విజయనగరం: పోలియో రహిత ప్రపంచాన్ని చూడాలన్న లక్ష్యంతో ఆరు జిల్లాల్లో 4,300 సభ్యులు ఏకమై ఒక లక్షా 25వేల 16 రూపాయలు నిధులు సమకూర్చి సేవలు అందిస్తున్నామని ఇది రోటరీ ఫౌండేషన్‌తో చేస్తున్నామని రోటరీ గవర్నర్ విశ్వనాధ్ తెలిపారు స్థానిక మెసానిక్ టెంపుల్‌లో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక డాలర్ 9 మందికి పోలియో మందులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇక కేరళ వరదబాధితులకోసం క్లబ్ విజయనగరం యూనిట్ నుంచి విద్యార్థుల నుంచి సేకరించిన 25 వేలుతో పాటు క్లబ్ 2 లక్షల రూపాయల సమాయం అందించడం జరిగిందని అలాగే 24 గ్రామాల్లో అక్కడ బాధితులకు 3 వేల గృహాలను నిర్మించాలని సంకల్పించామని తెలిపారు. నాయకత్వ లక్షనాలున్న యువతను రోటరీలో ప్రవేశ పెట్టి సేవాదృక్పంధం అలవర్చి వారిలో ఉన్న సృజనకు తగ్గ ఉదోయగాల కల్పన...క్రమశిక్షణ ఇత్యాది కార్యక్రమాలను కూడా నిర్వమిస్తున్నామన్నారు. సమావే:ంలో విజయనగరం క్లబ్ అధ్యక్షులు రకతదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. స్థానిక స్వర్గధామ పున:నిర్మాణ కార్యక్రమంలో భాగంగా రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో క్లబ్ కార్యదర్శి అజయ్‌మురార్కా, అసిస్టెంట్ గవర్నర్ ఆనంద్ అగర్‌వాల్, ఛీప్‌అడ్వయిజర్ ఎం.రామారావు, పోలాయో ఇరాడికేషన్ వింగ్ చైర్మన్ డిఎస్పీ లింగం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నైతిక విలువల సమాహారం లాల్ బహదూర్ శాస్త్రి

విజయనగరం: రాజకీయ నైతిక విలువల సమాహారం లాల్ బహదూర్ శాస్త్రి అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మహక్కు అని తిలక్ ఇచ్చిన నినాదం లాల్ బహదూర్‌ని ఆకర్షితుడ్ని చేసిందని, వివాహ సమయంలో కేవలం ఐదు గజాల ఖద్దరు గుడ్డను కట్నంగా స్వీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. శాస్త్రి జీవితకాలంలో మొత్తంగా ఏడుసార్లు జైలుకు వెళ్లి, తొమ్మిదన్నర ఏళ్ళు జైలు శిక్ష అనుభవించారని, భారత ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి అందించిన సేవలు అమూల్యమైనవని అన్నారు. సమావేశంలో తొలుత లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, జక్కు రామకృష్ణలతో కలసి కృష్ణాజీ పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, గాయకులు కాగుపాటి లక్ష్మీకిరణం, పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# యువత సైన్యంలో చేరడానికి ఉత్సాహం చూపించాలి

## కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం : యువత సైన్యంలో చేరడానికి ఉత్సాహం చూపించాలని మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. మంగళవారం స్థానిక రైల్వేస్టేసన్‌లో రిటైర్డ్ నేవల్ అధికారి ఎస్.రామరాజు రూపొందించిన షిప్ నమూనాను అశోక్ గజపతిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ నేవల్ ఉద్యోగి రామరాజు యువతకు స్ఫూర్తి కలిగించాలనే లక్ష్యంతో సొంత నిధులు వెచ్చించి షిప్ నమూనాను తయారు చేయడం అభినందనీయమన్నారు. అలాగే తన సూచన మేరకు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేయడానికి అనుమతిచ్చిన రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నేటి యువత సైన్యంలో చేరడానికి ఉత్సాహం చూపించడం శుభసూచకమన్నారు. సమాజంలో సైనికుని పట్ల గౌరవభావం పెరిగిందన్నారు. దేశ రక్షణే ధ్యేయంగా సైనికులు 24గంటలు కర్తవ్య దీక్షతో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్



**గాంధీజి విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న బిజెపి నాయకులు**

నాతవరం : గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక బిజెపి నాయకులు స్థానిక చెత్త సందప కేంద్రం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం చేట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు ఎల్.విక్రమ్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు సూరిబాబు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నిరుద్యోగులకు వరం యువనేస్తం

పథకం ప్రారంభోత్సవాల్లో లబ్ధిదారులంతా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు భృతి రూ.వెయ్యితో పాటు అప్రెంటిస్‌షిప్ సమయంలో రూ.1500 ప్రోత్సాహకంగా ఇచ్చేందుకున్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భృతికి అర్హులై ఇప్పటికీ దరఖాస్తు చేసుకోనివారు ప్రతి నెలా 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

**ఇది ఎన్నికల పథకం కాదు**

సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే ఏదైనా సాధ్యమేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమం ఒక ఫ్లాట్‌ఫాం కింద ఉపయోగపడుతుందని, దీన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాకే నిరుద్యోగ భృతి జమ చేస్తామని చెప్పారు. తాను నిత్య విద్యార్థినని.. అనునిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానని, అలా ఉన్నప్పుడే అందరికంటే ముందుకెళ్లగలమని సీఎం అన్నారు.

**కష్టపడేవారికి అవకాశాలు మెండు**

ముఖ్యమంత్రి యువనేస్తం ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన పథకం కాదని సీఎం స్పష్టం చేశారు. కష్టపడేవారికి అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. నీరు కూడా లేని అనంతపురం జిల్లాలో కియా సంస్థ వస్తుందని ఊహించారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. కియా సంస్థకు నీరు అందే ఏర్పాటు చేశామని, జనవరిలో మొదటి కారు కూడా వస్తుందని చెప్పారు. శ్రీ సిటీలో ఫాక్స్‌కాన్ ఏర్పాటయ్యేలా సహకరించామని సీఎం వివరించారు.

# బాబును గెలవనీయను.. జగన్ గెలిచే ప్రసక్తి లేదు

అందించారు. అంజనేయుడికి పూజ చేసిన అనంతరం తన పర్యటనకు వెళ్లారు. డ్వాక్రా టీడీపీ తీసుకు వచ్చిన పథకం కాదు పవన్ కళ్యాణ్ డ్వాక్రా మహిళలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను జనసేనానికి విన్నవించుకున్నారు. డ్వాక్రా పథకం అనేది టీడీపీ తీసుకు వచ్చిన పథకం కాదని, అది అంతర్జాతీయ పథకమని చెప్పారు. దీనినే తెలుగుదేశం ప్రభుత్వం కూడా అమలు చేసిందని ఆయన అన్నారు. స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు తప్పులు చేస్తూ డ్వాక్రా మహిళలను అమాయకులుగా చేసి దోచుకుంటున్నారని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులు ఉచితంగా ఏమీ డ్వాక్రా మహిళలకు డబ్బులు ఇవ్వడం లేదని చెప్పారు. డ్వాక్రా మహిళలకు నిజంగానే అండగా ఉండి ఉంటే చంద్రబాబు 2004, 2009లో ఓడిపోయి ఉండే వారు కాదన్నారు. అలాగే 2014లో తమ మద్దతుతో గెలిచే అవకాశం వచ్చేది కాదన్నారు. 2019లో చంద్రబాబును గెలవనీయను 2019లో చంద్రబాబు గెలిచే ప్రసక్తి లేదని, ఆయనను గెలవనీయనని, 2019లో టీడీపీ ఎవరి సపోర్ట్ లేకుండా గెలవలేదని, మీరు దోచుకుంటూ ఉంటే చూస్తూ కుర్చోమని పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ కూడా గెలవరు 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా గెలిచే ప్రసక్తి లేదని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని అన్నారు. కొత్త రాజకీయ మార్పు రాబోతుందని జోస్యం చెప్పారు. అందరు కూడా ఆ మార్పును స్వాగతించాలని సూచించారు. మనకు ప్రభుత్వం ఉత్తినే ఏమీ ఇవ్వడం లేదని, అది మన హక్కు అని జనసేనాని అన్నారు.

# విద్వేషాలే దేశ విభజనకు కారణం

ప్రపంచంలోని కోట్లాది మంది ప్రజలకు గాంధీజీ దారి చూపారు అని మోదీ పేర్కొన్నారు.

ఆహారాన్ని కొద్దిగా కూడా వృథా చేయకూడదని, విలువలతో అహింసాయుత పద్ధతితో జీవించాలని, ఐకమత్యంతో మెలగాలని మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని ప్రజలు అవలంభించాలి. పరిశుభ్రత, పచ్చదనం గురించి మనం ఇప్పుడు తీసుకునే చర్యలతో మన భవిష్యత్ తరాలు ఎంతగా లాభపడతాయో ఆలోచిద్దాం. దాదాపు ఎనిమిది దశాబ్దాల క్రితం వాతావరణ కాలుష్యం అంతగా లేదు. అయినప్పటికీ, గాంధీజీ సైకిల్‌ను వాడేవారు. నాలుగేళ్లుగా దేశంలోని 130 కోట్ల మంది ప్రజలు స్వచ్ఛభారత్‌లో పాల్గొంటూ గాంధీజీకి నివాళులు అర్పిస్తున్నారు. 85 మిలియన్ల మంది కొత్తగా మరుగుదొడ్లు నిర్మించుకున్నారు అని మోదీ అన్నారు.

**జాతిపితకు నివాళులర్పించిన ప్రముఖులు**

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. దిల్లీలోని రాజ్‌ఘాట్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ సహా పలువురు ప్రముఖులు మహాత్ముడికి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా వారు గాంధీకి నివాళులర్పించారు.

# నిరుద్యోగ యువతకు భరోసా

జరుగుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగ భృతి తోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ దీన్ని ఆసరాగా తీసుకుని జీవితంలో స్థిరపడాలి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ విశాఖలో 3 సార్లు నిర్వహించిన పెట్టుబడి భాగస్వామ్య సదస్సుకు అనూహ్య స్పందన 15 లక్షల 67 వేల కోట్ల పెట్టుబడులతో 2,612 ఒప్పందాలు.. 32 లక్షల 76 వేల 217 మందికి ఉద్యోగావకాశాలు వివిధ దశల్లో ఉన్న ఒప్పందాల అమలు చేస్తోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పలు వినూత్న పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ 24 వేల 500 కోట్ల మేర రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలకు పది వేల రూపాయల పెట్టుబడి నిధిని అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువత సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి యువ నేస్తం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 22 - 35 మధ్య వయసు గల చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి గానెలకు వెయ్యి రూపాయలు అందజేస్తూ వారు కోరుకున్న వృత్తిలో మంచి శిక్షణను అందజేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లలో పలు పథకాలను, పాలసీలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఫలితంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నిలవడం ఎంతో గర్వ కారణమన్నారు. విశాఖలో 3 సార్లు నిర్వహించిన పెట్టుబడి భాగస్వామ్య సదస్సు కు దేశవిదేశాల్లోని పారిశ్రామిక ప్రముఖులు నుండి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. 15 లక్షల 67 వేల కోట్ల పెట్టుబడులతో 2,612 ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రయోగాత్మకంగా వీరి బ్యాంకు ఖాతాలకు రూపాయి చొప్పున నేడు జమ చేయడం జరిగిందన్నారు. అన్ని సక్సెస్ అయ్యాయన్నారు. బుధవారం అన్ని బ్యాంక్ ఖాతాలకు వెయ్యి చొప్పున జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీరందరికీ నిరుద్యోగ భృతి తోపాటు స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ ఇచ్చి మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగేలా సహకరిస్తామని ఆయన తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జి సృజన, ట్రైనీ కలెక్టర్ దినేష్ కుమార్, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు తదితరులతోపాటు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంకల్పమే బలం... సాహసమే జయం

లక్ష్మీదేవి పేట చేరి మధ్యాహ్నం భోజనానంతరం నెల్లిమర్ల మొయిద జంక్షన్ వద్ద బహిరంగ సభలో పాల్గొన్నారు. వీరి వెంట నేతలు మజ్జి శ్రీనివాసరావు, బొత్స సత్యనారాయణ, బెల్లాన చంద్రశేఖర్, పెనుమత్స సాంబశివరాజు తదితర నాయకులు ఉన్నారు. ప్రతీ చోట చిన్నపిల్లకు ముద్దులు పెడుతూ, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ వారు పట్టిన బ్రహ్మరధానికి కృతజ్ఞతలు తెలుపుతూ పాదయాత్ర కొనసాగించారు.



*నగర ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నగర ఆహార తోపుడు బండ్ల సంక్షేమ సంఘం, చిరు వ్యాపారుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 150 వ జయంతి సందర్భంగా విశాఖ సెంట్రల్ పార్కు ఎదురుగా హాకర్స్ జోన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే గణేష్‌కుమార్, నగర తోపుడు బండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలాజీ, మహేశ్వరరావు, శ్రీనివాసరావు, అప్పలరాజు, సూర్యనారాయణ, ఈశ్వరరావులు పాల్గొన్నారు.*

## ఎస్డీఐ ద్వారా వివిధ స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు



ఆరిలోవః హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్ వారు స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా నిర్వహిస్తున్న స్వచ్ఛతే సేవ కార్యక్రమాల ముగింపోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి ప్రభుత్వ బాలికల పాఠశాలలో 500 మంది విద్యార్థినులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి వారికి ఉపయోగపడేలా శానిటరీ నాప్కిన్ బర్నింగ్ మెషిన్, మెటల్ డస్ట్ బిన్లు, శానిటరీ నాప్కిన్లు, జూట్ సంచులు వితరణ చేశారు. ఎస్డీఐలో జరిగిన మరో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ ఎ.హేమంత్ పాల్గొని హాజరైన 1, 2, 3, 6 వార్డుల పారిశుద్ధ్య కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. గాంధీజీ కలలుకన్న స్వరాజ్యం సాకారమవడానికి స్వచ్ఛత ఒక సాధనమని, మనస్సును, శరీరాన్ని, పరిసరాలను పరిశుద్ధంగా ప్రతీ ఒక్కరు ఉంచుకోవాలని ఉద్బోదించారు.

నగరాన్ని ప్రతీదినం నిరంతర శ్రమతో సుందరంగా ఉంచుతున్న ప్రతీఒక్కరిని 1వ వార్డు వైద్యాధికారి డాక్టర్ జయరాం శ్లాఘించారు. అందరికి స్వచ్ఛతా టీ షర్టులు, కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ నరసింహ దాసు, మహేష్, శ్రీనివాసు, రమణ, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా గాంధీ 150 జయంతి ఉత్సవాలు

- మహాత్మా గాంధీకి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్
- సత్యం, శాంతి, అహింసలను పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపు



విశాఖపట్నం : జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతినిపురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్, జాయింట్ కలెక్టర్ జి సృజన, ట్రైనీ కలెక్టర్ కే. దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సి చంద్రశేఖర్ రెడ్డి మహాత్మా గాంధీ మరియు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బందితో జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ సమావేశమై మహాత్మా గాంధీ మరియు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి త్యాగాలను కొనియాడారు. మహాత్మా గాంధీ చూపిన బాటలో ఉద్యోగులు అందరూ పయనించాలని, సత్యం, శాంతి , అహింసలను పాటించాలని కోరారు. అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 925 గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జివిఎంసి, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ మధ్యకాలంలో అరకులో జరిగిన దుర్ఘటన మహాత్మ గాంధీ చూపిన శాంతి, అహింసలకు విరుద్ధమని, ఇటువంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో అందరూ నడుస్తూ సత్యం, శాంతి, సహనం, అహింసలను ఆచరించాలని జిల్లా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్లోని అన్ని విభాగాలకు చెందిన సూపరింటెండెంట్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళి



విశాఖపట్నం : మహాత్మా గాంధీజీ 150వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలతో జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖ - ఆరోగ్య విశాఖ సాధనే నిజమైన నివాళిగా అభిప్రాయపడ్డారుఅనంతరం దివంగత ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. తదుపరి జి.వి.ఎం.సి. కాన్ఫరెన్స్ హాల్లో గాంధీజీ చిత్రపటానికి అదనపు కమిషనర్లు జి.వి.వి.ఎస్.మూర్తి, టి.సకలా రెడ్డి, సి.ఇ.ఎన్. దుర్గాప్రసాద్, సి.ఎం.ఓ.హెచ్ డా॥ హేమంత్, ఎస్ఇలు వినయ్కుమార్, వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, ఇఇలు ఉదయ్, గణేష్ కుమార్, సుధాకర్, కేశవరెడ్డి, రాజారావు, జోనల్ కమిషనర్లు నల్లనయ్య, చిట్టిబాబు, ఎఎంఓహెచ్లు డా॥ సుధాకర్, డా॥ లక్ష్మి తులసి, ఎసిపిలు నాయుడు, సత్యనారాయణ తదితరులు ఘన నివాళులర్పించారు.



# మహాత్ముల త్యాగాలు స్ఫూర్తిదాయకం

## సిటీ కాంగ్రెస్ నాయకులు



విశాఖపట్నం: మహాత్ముల త్యాగాలను మరువలేమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా మంగళవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు భవిష్యత్తులో సుఖసంతోషాలతో జీవించాలనే దృక్పథంతో ఎంతో మంది నాటి నాయకులు త్యాగాలు చేశారని, అటువంటి మహానీయులను మరువలేమని అన్నారు. నాటి నాయకుల అడుగు జాడల్లో పయనించడానికి ప్రయత్నించాలని చెప్పారు. ఇటువంటి మహానీయుడి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం సాధించేందుకు దశల వారీగా చేసిన ఉద్యమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివకుమార్, కాంగ్రెస్ నాయకులు 35వ వార్డు అధ్యక్షుడు యర్రంశెట్టి శ్రీనివాస్, గొంపా గోవింద్, గుత్తుల శ్రీనివాస్, లింగం శ్రీనివాస్, కర్రి రామారెడ్డి తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను జీవించనీయండి.. అడవులను పరిరక్షించండి..



విశాఖపట్నంః"వన్యప్రాణులను జీవించ నీయండి.. అడవులను పరిరక్షించండి.." అనే నినాదంతో పర్యావరణ మార్గదర్శి వైశాఖి వాలంటీర్లు మంగళవారం ఎమ్.వి.పి. కాలనీలో గల సెవెన్త్ డే ఎడ్వన్టిస్ట్ స్కూల్లో విద్యార్థులకు "జాతీయ వన్య ప్రాణుల సప్తాహం" మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. విజయానంద్ మాట్లాడుతూ భూగోళంపై సమస్త జీవరాశినీ కాపాడుకున్నప్పుడే జీవవైవిధ్యం వల్ల జీవసమాజానికి పర్యావరణ సేవలు సక్రమంగా అందుతాయని, కలుషితం లేని గాలీ, నీరూ, పౌష్టికమైన, సమృద్ధి అయిన ఆహారం జీవులకు లభిస్తాయనీ ఆయన అన్నారు.

భూమి కోతకు గురికాకుండా, నదులలో, సముద్రాల్లో కలవకుండా వుంటుంది. పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ వారు జంతువుల పరిరక్షణ మీద తీసిన డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించడం చాలా ఆనందదాయకమన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రతినిధి జి. సుష్మ మాట్లాడుతూ డాక్టర్ సూరపనేని విజయకుమార్ ఆధ్వర్యంలో విశాఖ నగరమంతా జాతీయ వన్యప్రాణుల సప్తాహాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. "మాతృ దేవోభవ... పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ... ప్రకృతి దేవోభవ...వన్యప్రాణి దేవోభవ" అన్నది ప్రతి ఒక్కరి నినాదం కావాలని కోరారు. పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ పిల్లలకు జంతువుల గురించి, పక్షుల గురించి, చెట్ల గురించి విద్యార్థులకూ, ఇతర ప్రజానీకానికీ అవగాహన కలిగించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ప్రధానంగా జంతు ప్రదర్శనశాలలు సైతం ప్రతి ఒక్కరిలో వన్య ప్రాణుల ఆవశ్యకత గురించి అవగాహన కలిగించేందుకు ఉప యోగపడతాయి.

కుటుంబమంతా ప్రకృతితో మమేకమై వుండడానికి జంతు ప్రదర్శనశాలలు ఉపయోగ పడతాయి. జీవావరణ పరిరక్షణలో మనమంతా భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రతినిధులు జి. దుర్గ, వి. లావణ్య, జి. దేవిప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## గాంధీ జయంతి సంధ్బంగా రక్త దాన శిబిరంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఉద్యోగులు

శ్రీకాకుళంః జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆర్. డబ్ల్యూ ఎస్ కార్యలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కలక్టర్ కె. ధనంజయరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి. జగన్మోహనరావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ అన్ని దానములు కంటే రక్తదానం గొప్పదని అన్నారు. సమాజంలో చాలామంది బాలింతలు రక్తహీనతతో మరణిస్తున్నారి అన్నారు. జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలకు గురైన వారు సకాలంలో రక్తం లభ్యం కాకపోవడంతో మరణిస్తున్నారని చెప్పారు. కావున 18 సంవత్సరములు పైబడి 60 సంవత్సరములు లోపు వయస్సు కలిగినవారు కర్తం దానముచేసి ప్రణదాతలు కావాలని కోరారు. మంగళవారం జరిగిన రక్తదాన శిబిరంలో 102 మంది ఆర్. డబ్ల్యూ ఎస్ సిబ్బంది పాల్గొని రక్తం దానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యూ ఎస్. ఎస్. ఇ. టి. శ్రీనివాసరావు, ఇఇ ఈశ్వరరావు, డెప్యూటీ ఇఇ ఆశాలత, రామకృష్ణ, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మధుసుధనరావు, అసోసియేషన్ మెంబర్లు హేమలత, కార్తీక్, కనకేశ్వరరావు, సిబ్బింది తదితరులు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల సహకారం మరువలేనిది

- అందరి సహకారంతోనే సమర్థవంతంగా సేవలందించాను
- సమాచార శాఖ డి.డి. బాబ్జీకి వి.జె.ఎఫ్. ఘనసన్మానము



విశాఖపట్నం : జర్నలిస్టుల సహకారంతోనే తాను సుదీర్ఘకాలంపాటు సమర్థవంతంగా సేవలందించ గలిగానని సమాచార శాఖ డిప్యూటీ డైరక్టరు ఎ. బాబ్జీ అన్నారు. బాబ్జీ పదవీ విరమణ చేసిన తరుణంలో మంగళవారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో వి.జె.ఎఫ్.లో ఘనంగా సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తన కెరియర్ ప్రారంభం నుంచి ఇక్కడ జర్నలిస్టులతో మెరుగైన సన్నిహిత సంబంధాలు కలిగివున్నానన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేశానని, ప్రజాసేవలో కూడా తనవంతు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలిగానన్నారు. సీనియర్ పాత్రికేయులు వి.వి. రమణమూర్తి, బులుసు ప్రభాకరశర్మ, యం. యుగంధర్రెడ్డిలు మాట్లాడుతూ బాబ్జీ అందించిన సేవలు మరువలేనివన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో బాబ్జీ సేవలు అందించారన్నారని వీరంతా కొనియాడారు. భవిష్యత్లో కూడా బాబ్జీ సేవలను ప్రభుత్వం ఉపయోగించాకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల పోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నిరంతరం జర్నలిస్టులతోనే మమేకమై బాబ్జీ ఎనలేని సేవలు అందించడం జరిగిందన్నారు. వి.జె.ఎఫ్. ఆవిర్భావం నుంచి బాబ్జీ ఇక్కడ జర్నలిస్టులతో మెరుగైన సంబంధాలు కలిగివున్నారన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు వి.జె.ఎఫ్. తమ శాయశక్తులా కృషిచేస్తుందన్నారు. విజయనగరం డి.పి.ఆర్.ఓ. డి. రమేష్, జి.వి.యం.సి పి.ఆర్.ఓ. నూకరాజులు మాట్లాడుతూ బాబ్జీ విధుల పట్ల క్రమశిక్షణతో మెలిగేవారన్నారు. ప్రతిఒక్కరికీ ఆయన తనవంతు సహకారం అందించేవారన్నారు. తదుపరి వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ తరపున బాబ్జీని ఘనంగా సన్మానించి సత్కరించారు. వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, సీనియర్ జర్నలిస్టులు పి. నారాయణ్, మనభూమి సత్యనారాయణ, వి.జె.ఎఫ్. కోశాధికారి పి.ఎన్. మూర్తి, సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, మాధవరావు, వరలక్ష్మి తదితరులంతా పాల్గొన్నారు.

***ఘనంగా గాంధీజయంతి వేడుకులు..***

వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వి.జె.ఎఫ్. ఆధ్వర్యంతో తొలుత పాత్రికేయులంతా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాలర్పించారు గాంధీ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని వీరంతా పిలుపునిచ్చారు.

## సింహగిరిపై సిఐఎస్ఎఫ్ సిబ్బంది దేవస్థానం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



సింహాచలంః శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి కొండపై ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సిఎస్ఐఎఫ్ విభాగానికి చెందిన 70 మంది ఉద్యోగస్తులు మరియు సింహాచలం దేవస్థానం సిబ్బంది కలిసి గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చెత్తను మరియు తుప్పలను నరికి శుభ్రపరిచి పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కలలుకనే వాటిలో ప్రధానమైనది స్వచ్ఛ భారత్ మనతో పాటుగా మనపరిసరాలను శుభ్రముగా ఉంచుకోవాలని కోరుకొనేవారని ఆయన జయంతి సంధర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ సిబ్బంది పాల్గొనగా సింహాచలం దేవస్థానం ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ రమణ, పి ఆర్ ఓ జైముని.ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఇగ్నోలో చిత్రలేఖన పోటీలు



విశాఖపట్నంః ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 150వ గాంధీజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అక్టోబరు రెండవ తారీఖున ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో స్వచ్ఛతయే సేవ అనే అంశంపై విశాఖపట్నం అంతర-పాఠశాలల చిత్రలేఖన పోటీలు నిర్వహించింది. స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛతా పక్షోత్సవాల ముగింపు కార్యక్రమంగా పరిశుభ్రత అనే అంశంపై విశాఖపట్నంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు జూనియర్ మరియు సీనియర్ కేటగిరీలలో ఈ పోటీలు నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు మాట్లాడుతూ ఈ పోటీలులో విద్యార్థులలోని ప్రతిభను వెలికి/తీయటంతో పాటూ వారిలో పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి, వారు నిత్య జీవితంలో పరిశుభ్రతను ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించే విధంగా తయారుచేస్తుందని అభిలషించారు. తరువాత నిర్వహించిన కార్యక్రమంలో ఈ పోటీల విజేతలకు బహుమతులతోపాటు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు, డా. కె. రవికుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పాటు, ఇగ్నో ఉద్యోగుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, అసిస్టెంట్ రిజిస్ట్రారు శ్రీ ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొని సభను జయప్రదం చేసారు.

# ఏపీఈపీడీసీఎల్లో మహాత్మాగాంధీ, లాల్బహదూర్శాస్త్రీల జయంతి వేడుకలు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ, భారతదేశ 2వ ప్రధానమంత్రి లాల్బహదూర్ శాస్త్రీల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధార ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్బహదూర్శాస్త్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ జీవితం భారతజాతికే కాకుండా యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు బొడ్డు శేషుకుమార్, టి.వి.యస్.చంద్రశేఖర్, బి.రమేష్ప్రసాద్, డి.ధర్మారావు, కెయస్ఎన్.మూర్తి, పి.వి.వి.సత్యనారాయణ, పి.నాగేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు, ఓ.సింహాద్రి, జి.శ్రీనివాసరెడ్డి, వి.విజయలలిత, జి.శరత్కుమార్, ప్రసాద్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## దోషులకే దండనే లేదా!?

ఉత్తర్రపదేశ్ రాజధాని లక్నోలో ఒక ప్రైవేట్ కంపెనీ ఉన్నతోద్యోగిని పోలీసులు కాల్చివేసిన తీరు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితిని సూచిస్తున్నది. ఈ ఒక్క హత్యనే కాదు, ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి సాగుతున్న ఎన్‌కౌంటర్లు రాష్ట్రంలో చట్టబద్ధ పాలన సాగుతున్నదా అనే సందేహాన్ని కలిగిస్తున్నాయి. యాపిల్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న 38 ఏండ్ల వివేక్ తివారీ తమ కంపెనీ కొత్త ఫోన్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అర్ధరాత్రి ఇంటికి వెళుతున్నాడు. తన సహోద్యోగి అయిన మహిళను కారులో ఆమె ఇంటి దగ్గర దింపి వెళ్ళాలనుకున్నాడు. మార్గమధ్యంలో పోలీసులు ఎదురుపడి కారు ఆప మన్నారనీ, అయినా ఆపకపోవడంతో పోలీసులు ఆటకాయించారని తెలుస్తున్నది. వివేక్ తివారీ కారు వేగం తగ్గించడంతో, ఒక పోలీసు కానిస్టేబుల్ కిటికీ దగ్గరకు వచ్చి కాల్పులు జరిపాడనీ, దీంతో అతడు మరణించాడని అదే కారులో ప్రయాణిస్తున్న మహిళ వెల్లడించింది. పోలీసులు నిష్కారణంగా ఒక నిరపరాధిని కాల్చివేయడం ఎట్లా సాధ్యమైందనేది ఆలోచించవలసిన విషయం. ఈ ఘోరం జరిగిన వెంటనే పోలీసులపై చర్య తీసుకోవడానికి బదులు వారిని కాపాడటానికి ప్రయత్నించడం కూడా దారుణం. కారులోని ఇరువురు శృంగార భంగిమలో ఉన్నారనీ, తమపై కాల్పులు జరుపబోతే ఆత్మ రక్షణకు ఎదురు కాల్పులు జరిపామని పోలీసులు కట్టు కథలు చెప్పి సమర్థించుకోవడానికి ప్రయత్నించారు. సంఘటన స్థలంలోని కారును మరింత ధ్వంసం చేయడం కూడా మరో కొత్త కథను అల్లడానికి ప్రయత్నిస్తున్నారనే అనుమానాలకు తావిస్తున్నది. తనభర్తను హతమార్చడమే కాకుండా, ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడటాన్ని భార్య తీవ్రంగా తప్పు పడుతున్నది. ఈ ఒక్క ఘటనలోనే కాదు, ఆదిత్యనాథ్ పాలనలో నెలకొన్న అరాచక పాలనపై కొందరు పోలీసు అధికారులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వాస్తవాన్ని అంగీకరించి దోషులపై చర్య తీసుకొని, ప్రజలకు వ్యవస్థల మీద నమ్మకం పెంచాలే తప్ప వెనుకేసుకురాకూడదు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తప్పేదైనా ఉం టే, అతడిని చట్టప్రకారం అరెస్టు చేసి చర్యలు తీసుకోవచ్చు. కానీ అక్కడికక్కడే హతమార్చే అధికారం పోలీసులకు లేదు. పోలీసులు అంత అలవోకగా ఒక వ్యక్తి ప్రాణాలను బలిగొన్నారంటే, అందుకు ఉత్తర్రపదేశ్‌లో ఆదిత్యనాథ్ పాలనలో దిగజారిన పరిస్థితులే కారణం. 2017 మార్చిలో ఉత్తర్రపదేశ్‌లో బీజేపీ రథసారథిగా ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి పోలీసులకు విచ్చలవిడి అధికారాలు ఇచ్చారనే ఆరోపణ ఉన్నది. నేరాలను అరికడుతామనే ఒక్క కారణం చూపి అనేక మందిని వెంటాడి హతమార్చారనే కథనాలు అనేకం ఉన్నాయి. ఆదిత్యనాథ్ అధికారానికి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలో కనీసం పదిహేను వం దల ఎన్‌కౌంటర్లు జరిగాయి. అరువై ఆరు మంది మరణించారు. ఏడు వందల మంది గాయపడ్డారు. నలుగురు పోలీసులు మరణించారని అధికారులు చెబుతున్నారు. వీరంతా నేరగాళ్ళ ని పోలీసులు అంటున్నారు. అయితే ఇప్పటి వరకు పోలీసుల చేతిలో మరణించినవారిలో దాదాపు పదిహేను మంది మాత్రమే కరుడుగట్టిన నేరగాళ్ళని, మిగతావారు చిల్లర దొంగలని లేదా పోలీసులు వివిధ కేసుల్లో ఇరికించిన వారని అంటున్నారు. మొదట నేరగాళ్ళనే ముద్ర వేసి ఆ తర్వాత హతమార్చారని కూడా ఆరోపణలున్నాయి. వారు నేరగాళ్ళే అయినా చట్టబద్ధంగా శిక్షించాలే తప్ప, పోలీసులు యథాలాపంగా సగటున రోజుకు నాలుగైదు సార్లు కాల్పులు జరుపడం దిగ్భ్రాంతికరం. చట్టబద్ధ పాలన లేనప్పుడు, సామాజికంగా బలహీనవర్గాలు ఎక్కువగా బలయ్యే అవకాశం ఉంటుంది. యూపీ పోలీసులు కాంట్రాక్టు హత్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. అధికార పక్షానికి కొమ్ముకాసి ప్రతిపక్షాలను అణిచివేసే అవకాశాలు కూడా ఉన్నాయి. సామాజిక వ్యత్యాసాలు, కుల వైషమ్యాలు ఎక్కువగా ఉన్న ఉత్తర్రపదేశ్‌లో పోలీసులకు ఇట్లా అపరిమిత అధికారాలు కట్టబెట్టడం ప్రమాదకర పోకడ. ఉత్తర్రపదేశ్‌లో గూండాగిరి ఎక్కువగా ఉన్నదనేది వాస్తవం. గతంలో ములాయం సింగ్ పాలనలో ఇటువంటి అరాచక పరిస్థితులు నెలకొనడంతో, ఆ తర్వాత కాలంలో అధికారం చేపట్టిన మాయావతి నేర ముఠాలను కఠినంగా అణిచివేశారు. చట్టబద్ధపాలన నెలకొల్పడం ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రజల్లో నేర రాజకీయాలపై నెలకొన్న ఆగ్రహాన్ని ఆసరాగా చేసుకొని చట్టవిరుద్ధ పాలనను సాగించడం ఇంకా ప్రమాదకరం. రాజకీయ ప్రాపకం లేకుండా నేర ముఠాలు లేవు. ఉత్తర్రపదేశ్ వెనుకబాటుతనం కూడా నేరస్థులను పెంచి పోషిస్తున్నది.

## మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేద్దాం

### బాటజంగాలపాలెం గాంధీవిగ్రహావిష్కరణ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరాజు



మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసిన శ్రీనివాసరాజు
ఎంపీడీవో రమేష్‌నాయుడు

సబ్బవరం: మండలంలోని బాటజంగాలపాలెం గ్రామంలో గాంధీ మహాత్ముని విగ్రహం మంగళవారం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రజ లకు పిలుపు నిచ్చారు. మండ లంలో అనేక గ్రామాల్లో గాంధీ జయంతి సందర్భంగా మహా త్ముని విగ్రహానికి పూల మాలలు వేసి టీడీపీ నాయకులు, వైసీపీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో రమేష్‌నాయుడు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ అడుగు జాడ లలో నడవాలని ప్రజలను కోరారు. మహాత్ముని త్యాగం వలన మనకు స్వాతం త్ర్యం సిద్ధించిందన్నారు. ఆయనను ఎన్నటికి మరిచి పోకూడదని మన మదిలో స్మరించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మహాత్మ గాంధీ 150 వ జయంతి సంధర్భంగా ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి లాల్ బహదూర్ శాస్త్రీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .
ఈ కార్యక్రమం లో పార్లమేంటు సమన్వయ కర్త ఎజజ సత్యన్నారయణ, అసేంబ్లీ సమన్వయ కర్తలు వంశీ కృష్ణా శ్రీనివాస్ , నాగిరేడ్డి .పి.వి .రమణ మూర్తి , నాయుకులు జాన్వేస్లీ , రామన్న పాత్రుడు , బర్కత్ఆలీ, కోండా రాజీవు గాందీ, షరీఫ్ , వేంకట లక్ష్మీ, శివరామకృష్ణ , కాళిదాసు రేడ్డి తదితరుల పాల్గోన్నారు.

## నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు వరం

### మంత్రి అయ్యన్నపాత్రుడు



లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను అందజేస్తున్న మంత్రి

నర్సీపట్నం : నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు ఒక వరమని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ మినీస్టేడియంలో యువ నేస్తం లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 10లక్షల మంది నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.1000లు అందించడానికి నిర్ణయించామన్నారు. ఇంకా అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ భృతితో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో స్కిల్‌డెవలప్‌మెంట్ కోర్సులు పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా తానే స్వయంగా నర్సీపట్నంలో స్కిల్‌డెవలప్ మెంట్ కోర్సులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతీ ఇంటిల్లో నిరుద్యోగి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరాగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసి-2 సిరి, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి జమీలు, మాకవరపాలెం, నాతవరం ఎంపిపిలు రుత్తల చిన్నయ్యమ్మ, శింగంపల్లి సన్యాసిదేముడు, నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, రుత్తలశేషుకుమార్, నందిపల్లి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బా రావు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



ద్వారకానగర్ః పాత.. కొత్త.. చిన్న.. పెద్ద తాడాలు లేకుండా మనమందరం కలిసి పని చేసి రానున్న ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు పిలుపునిచ్చారు. నగర దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్తగా ప్రముఖ వైద్యులు, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి వెంకటణమూర్తిని నియమించిన అనతి కాలంలోనే నియోజకవర్గంలోని పార్టీలో ఉన్న అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులను కలుపుకుని సమన్వయంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రమణమూర్తికి వివిధ వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం నగర మాజీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు, పార్టీ సీనియర్ నాయకుడు ఈలం లక్ష్మణ్ డాక్టర్ రమణ మూర్తిని కలిసి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ వైద్యునిగా ఎంతో మంది బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ రమణమూర్తి లాంటి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులు పార్టీలోనికి రావటం పార్టీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని అన్నారు.

అందరం కలిసి కట్టుగా పని చేసి ఇక్కడ (దక్షిణంలో) డాక్టరన్నను,అక్కడ జగనన్నను గెలిపించి రాజన్న రాజ్యాన్ని తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలందిస్తానని విల్లూరి భాస్కరరావు తెలియజేశారు.

## సింహాచలం గాంధీనగర్‌లో

## ఘనంగా మహాత్మ గాంధీ 150 వ జయంతి వేడుకులు



సింహాచలం : 72 వ వార్డ్ సింహాచలం గాంధీనగర్ లో స్వర్గీయ మహాత్మ గాంధీ 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ ,లంక సత్తిబాబు, పంచదార్ల శ్రీనివాస్ తదితర టీడీపీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ విగ్రహానికి నివాళ్ళు అర్పించారు.

మరియు టీడీపీ నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కర్రి స్వామి ఉపాధ్యక్షుడు వై వరంబాబు ,గంట్ల కిరణ్ గుసిడి శంకరరావు ఇతర టీడీపీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు అనంతరం గాంధీనగర్ వాసులకు స్వీట్లు పంచిపెట్టారు అనంతరం జనసేన 72 వ వార్డ్ నాయుకులు కాపు సుకుమార్, విజయరామరాజు కిలారి శ్రీను ఇతర జనసేన నాయకులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరూ గాంధీగారిని మార్గదర్శకంగా తీసుకొని సమాజశ్రేయస్సుకు పాటు పడాలని గాంధీ గారి కలల్లో వొకటైనా మనశుభ్రతతోపాటు పరిసరాలశుభ్రత పాఠించాలని యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు

## గాంధీజీ ఆశయ సాధనకు కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

శ్రీకాకుళం : జిల్లాలోని ప్రతీ ఒక్కరూ మహాత్మగాంధీ ఆశయాల సాధన కోసం సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ , గ్రామస్వరాజ్ వంటి కార్యక్రమాలకు పూజ్యబాపూజీ నాడే శ్రీకారం చుట్టారని, అయితే వాటి సాధనకోసం మనందరం పెద్దఎత్తున కృషిచేయాలన్నారు. మహాత్మగాంధీ 150వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, సంయుక్త కలెక్టర్ కె.వి.యన్.చక్రధరబాబు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ధీరోదాత్తుడు పూజ్యబాపూజీ అని కొనియాడారు. నాటి స్వాతంత్ర్య స్వేచ్ఛావాయువులను నేడు మనం అందుకుంటున్నామని గుర్తుచేసారు. దేశవ్యాప్తంగా పారిశుద్ధ్యం మెరుగుపడాలని స్వచ్ఛభారత్ కార్యక్రమానికి, గ్రామాల్లో వలసలు లేకుండా నగరాలతో పాటు గ్రామాలు కూడా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గ్రామస్వరాజ్ కార్యక్రమానికి నాడు గాంధీజీ శ్రీకారం చుట్టారన్నారు. పూజ్యబాపూజీ ఇచ్చిన పిలుపు మేరకు భారత ప్రధాని స్వచ్ఛబారత్ పేరిట పారిశుద్ధ్య కార్యక్రమానికి గాంధీ జయంతి రోజునే ప్రారంభించు కోవడం ముదావహం అన్నారు. నిరాడంబరత, సత్యవాక్కు, అహింస, పోరాటపటిమ, ప్రజల సమస్యలను పరిష్కరించడం వంటివి గాంధీజీ మనకు మిగిల్చిన గుర్తులని పేర్కొన్నారు.

## 4న విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు

రోలుగుంట : గ్రంధాలయ వారోత్సవాలు పురస్క రించుకొని ఈ నెల 4న మండల స్థాయిలో ఆటలు, వ్యాస రచన తదితర పోటీలను నిర్వహించనున్నట్లు గ్రంధాల యాధికారి వరహామణి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4న మండల స్థాయి, 25న జిల్లా స్థాయి, 28న జోనల్ స్థాయిలో నిర్వహిస్తామన్నారు.

ఈ పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగం 4, 5 తరగతి విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, రైటింగ్, పాటలు, చిత్రలేఖనం, పద్యాల పోటీలు, జూనియర్స్ 6, 7 తరగతి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన, సీనియర్స్ విభాగంలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తత్వ, పుస్తక సమీక్ష అంశాలపై పోటీలు ఉంటాయన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

భీమునిపట్నం : స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో భీమిలి ఎం.పి.పి. యరబాల కృష్ణవేణి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ముందుగా ఆమె ఎమ్డీఓ కార్యాలయంలో వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే భీమిలి జోనల్ కార్యాలయం అవరణము లో వున్న గాంధీ విగ్రహానికి జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో భీమిలి డివిజన్ టి.డి. పి. అద్యక్షులు గంటా నూకరాజు జోనల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో వున్న గాంధీ విగ్రహానికి జనసేన పార్టీ అధ్యక్షులు అలీవర్ రాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే భీమిలి తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో భీమిలి ఎ.పి.డి.ఓ కార్యాలయం నందు మరియు భీమిలి బీచ్ పార్క్ లోఉన్న మహాత్ముని విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో జన్మించారని, విద్యాబ్యాసం మొత్తం భారతదేశం మరియు ఇతర దేశాలయందు పూర్తి చేయడం అయిందని.

బ్రిటిష్ వారు మనదేశ సంపదను దోచుకోవడమే కాకుండా బారతీయుల్ని బానిసలుగా చేసి హింసించేవారు. ఇది సహించని గాంధీ శాంతియుతంగా భారతదేశం లో ఉన్న ప్రతీ రాష్ట్రాన్ని, జిల్లాల్ని, గ్రామాల్ని సందర్శించి బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేయడం జరిగిందని, ఈ కోవలోనే ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాలను చేసి బ్రిటీష్ వారికి ముచ్చెమటలు పట్టించారని. ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా బ్రతుకు తున్నామంటే, మనకు స్వాతంత్ర్యం వచ్చిందంటే మహాత్మా గాంధీ యొక్క కృషి ఫలితమే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, చురకల రమణ, భాగం గోపాల్, వియ్యపు పోతురాజు, దాసరి వెంకటేష్, కాగుపాటి శంకర్, డెక్కతి సూర్యనారాయణ, కంచెర్ల కామేష్, సత్తరపు శివ, కృష్ణారావు మాస్టర్, రాజగిరి రమణ, రాజు పాల్గొన్నారు.

## ముగిసిన ఆటల పోటీలు



భీమునిపట్నం : చిట్టివలస జిల్లా పరిషత్ ప్రాదమికోన్నత పాటశాల మైదానం లో జరిగిన ఆటల పోటీలు ముగింపు కార్యక్రమానికి జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, భీమిలి సి.ఐ. బాలసూర్యారావు, పాల్గొన్నారు.నిర్వహణ ఖర్చులు నిమిత్తం దీవిస్ కంపిని భీమిలి మండలం చిప్పాడ దీవిస్ లేబోరేటరీ యాజమాన్యం రెండు లక్షల పది వేలు చెక్కును క్రీడానిర్వాహకులకు అందజేసారు.ఈ సందర్బంగా సి.ఐ.మాట్లాడు తూ విద్య తో పాటు ఆటలు కూడా ఆడు కోవాలని అప్పుడే ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాదాన్యత నిస్తుందని అన్నారు.టి.డి.పి.అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ చదవు తో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం వుండాలని తెలిపారు.అనంతరం ఆటల పోటీల లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమం లో ప్రదానోపాద్యులు జి.సూర్యనారాయణ,పి.ఈ.టి.సి.హెచ్ వెంకటరెడ్డి,సురేష్,జాన్ రబ్బీ,వర్మ, వుయ్ కేర్ యు సంస్థ ఇన్ చార్జ్ వెంపాడ.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

భీమునిపట్నం : భీమిలి మండలం కాపులుప్పాడ రెవెన్యూ పరధిలో వున్న ప్రభుత్వ భూమి అక్రమ అమ్మకాన్నిఅడ్డు కోవాలని అధికారులకు యువజన కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సూరాడ.నర్సింగరావు కోరారు.

ఈ విషయము పై తహసిల్దారు కార్యాలయంలో డి.టి. త్రినాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కాపులుప్పాడ గ్రామం సర్వే నెం 314 లో మంగమారిపేట గో కార్టింగ్ జంక్షన్ ఎదురుగా కొండ ఏటవాలు ప్రదేశం లో వున్న ప్రభుత్వ భూమిని అప్పారావు అనే ఆసామి సుమారు నలబైలక్షలకు విక్రయించేందుకు ప్రయ త్నం చేస్తున్నాడని సంబంధిత వ్యక్తి గతం లో కూడా ప్రభుత్వ భూమిని ఆక్రమించి విక్రయించాడని ఆరోపించారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# సత్తిబాబుకి ఫెలోషిప్ అవార్డు




యానాం: ఇండో దుబాయ్ ఫెలోయిన్ ట్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలం దించినందుకుగాను మత్స్యకార నాయకుడు సొషల్ వర్కర్ మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు)కి ఇండో దుబాయ్ ఫెలోషిప్ అవార్డుతో సత్కరించారు. సెప్టెంబర్ 28వ తేదీన కలిజా గ్రాండ్ హెూటల్‌లో దుబాయ్ సేట్లు తార్క్యిమోసా, అహ్మద్ అలర్జా చేతులు మీదుగా ఈ అవార్డు ప్రధానంచేశారు. యానాంలో పలు సేవా కార్యక్రమాలద్వారా చేసిన కృషికి ఫలితంగా ఈ అఇఆర్డు దక్కిందని అవార్డు గ్రహీత సత్తిబాబు తెలిపారు.

తనతోపాటు 18మంది ప్రముఖులకు ఈ అవార్డు ప్రధానం చేశారన్నారు. అవార్డు స్వీకరించి అనంతరం స్వదేశం వచ్చిన సత్తిబాబుకి ఆయన అభిమానులు ఘనస్వాగతం పలికి పూలమాలలు, దుశ్శాలవలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్‌ను సక్రమమార్గంలో పెట్టుకోవాలని ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి యువనేస్తం - నిరుద్యోగ బృతి' కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ పెద్దాపురం, సామర్లకోట మునిసిపాలిటీల రూరల్, టౌన్ పరిధిలో 745 మందికి యువనేస్తం నిరుద్యోగ భృతి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. యువకులు స్కిల్ డెవలప్‌మెంట్, తదితర ఉపాధి కార్యక్రమాలలో శిక్షణ ద్వారా నైపుణ్యం సాధించాలని కోరారు.

అనంతరం మునిసిపల్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన "అన్నా క్యాంటిన్"ని చినరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 350 కోట్లతో రాష్ట్రంలో అన్నా క్యాంటిన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఆకలితో అమటించరాదన్న ఉద్దేశ్యంతో అన్నా క్యాంటిన్లు ప్రారంభించడ జరిగిందన్నారు.

అనంతరం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ విశ్రాంతి భవన్నాని, స్థానిక అల్లూరి సీతారామరాజు పార్కులో నిర్మించిన కార్మికుల సంక్షేమభవనాన్ని చిన రాజప్ప ప్రారంభించారు. పట్టణంలో పలు ప్రారంభోత్సవాలకు ఎండిఒ వసంతమాధవి, ఎంపిపి గుడాల రమేష్, జడ్‌పిటిసిలు చైర్మన్ సూరిబాబురాజు, బొడ్డు బంగారుబాబు, బేదంపూడి సత్తిబాబు కౌన్సిలర్ శేషాద్రి, డిఎస్‌పి సిహెచ్ రామారావు, సిఐ యువకుమార్, ఎస్ఐ, పోలీసులు, కార్యకర్తలు, యువనేస్తం అభ్యర్థులు పలువురు పాల్గొన్నారు.

# కృత్రిమ అవయవాలకు దరఖాస్తు స్వీకరణ




అరకులోయ: అఖిల భారతీయ అగర్వల్ సమ్మెలన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న కృత్రిమ అవయవాల కొరకు అరకులోయలోగల బివికె పాఠశాల ఆవరణలో మంగళవారం మండలంలో గల దివ్యంగుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎంపిడిఒ విజయకుమార్ పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేశారు. ఈ సేవా కార్యక్రమంలో మహవీర్ సేవాసదన్ ఉత్తరాంధ్ర జర్నలిస్టు ప్రింట్ జివిఎంసి రాష్ట్ర దివ్యంగ, వృద్ధ సంక్షేమశాఖ సంయుక్తంగా అరకులోయలో కృతిమ కాళ్ళు అమర్చేందుకు దివ్యంగుల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. రాజస్థాన్ నుంచి వచ్చిన వైద్య బృందం దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 30 మందిని ఎంపికచేశారు. వీరికి విశాఖపట్నంలోని రాజస్తాన్ సాంస్కృతిక మండల్ వద్ద ఈ నెల 13,17 తేదీలలో ఉచితంగా కృతిమ అవయవాలు పంపిణీచేస్తామని అఖిల భారత అగర్వల్ సమ్మెలన్ ఎపి అధ్యక్షుడు చందమల గర్వరల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక విలేఖర్లు, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల ఘనత తెలుగుదేశం పార్టీదే



ఆలమూరు ; రాష్ట్ర విభజనానంతరం సంక్షేమ కార్యక్రమాల ప్రతిష్టంగా అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. ఆలమూరు మండలం సూర్యారావుపేటలో గ్రామదర్శిని - గ్రామ వికాసం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలపై వినత పత్రాలు స్వీకరించారు .ఈ సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్య క్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, పిఎసిఎస్ ఛైర్మన్ వంటిపల్లి సతీష్ 'సిద్దిరెడ్డి పెదకాపు, రాయుడు సూరిబాబు ,కాల సాయి బాబా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి క్యాంపు కార్యాలయంలో మహాత్మ గాంధీ 150వ జయంతి వేడుకలు

పెద్దాపురం: స్థానిక దేవులూరి గార్డెన్‌లో గల వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి నాయకుడు దేవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మహాత్ముడి 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాంతి మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడుని మహనీయుని అందరు ఆదర్శంగా తీసుకోవాలని దొరబాబు కోరారు. ప్రాణాలు సైతం పణంగా పెట్టి ప్రేమతో, శాంతిమార్గం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన మహనీయుని మనం ఎన్నడు మరువరాదని దేవులూరి సుబ్బారావు అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి దొరబాబు, కౌన్సిలర్ మోజస్, 18వ వార్డు కౌన్సిలర్ అరుణ, పెద్దాపురం నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న దేవులూరి దొరబాబు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్య, వైద్యం జాతీయం చేయాలని రాష్ట్రపతికి వినతి



విశాఖపట్నం: కార్పొరేట్ విద్య, వైద్యం జాతీయం చేయాలని భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు వినతి పత్రం పంపినట్లు అడ్వకేట్స్ ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రధాన కార్యదర్శి, దిశ, సముద్రం స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు ఎపిబిసి సంఘం రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కదిరిరాము తెలిపారు. ఈ మేరకు న్యాయవాది కదిరిరాము పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్రపతితోపాటు ప్రధానమంత్రికి పంపిన వినతిలో 'ఒక దేశంలో.. ఒకే చట్టం కింద.. ఒకే గాలిపీలుస్తూ.. ఒకే లక్ష్యంలో నిష్క్రమిస్తూ.. ఒకే జీవిత గౌరవాన్ని పొందాల్సిన మనకు రెండు రకాల విద్య, రెండు రకాల వైద్యం ఇదేమి న్యాయం' అని వినతిపత్రంలో ప్రశ్నించారు. విద్య వైద్యాన్ని జాతీయకరణం చేయడం ద్వారానే ఈ దేశంలో తరతరాల అంతరాల అంతర్యం అంతరించి, మహాత్మ జోతిరావ్ పూలే కాంక్షించిన అందరికీ సామాజిక న్యాయం సిద్దిస్తుందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజలు ముందుకు రావాలని కోరారు.

# ఉప ముఖ్యమంత్రికి వేద పండితుల ఆశీర్వాదములు



అన్నవరం: తూ.గో.జిల్లా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయనకు అన్నవరం దేవస్థానం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. హైదరాబాదులో ఉన్న ఆయనకు వేద పండితులు శుభాకాంక్షలు తెలియజేసి స్వామివారి ప్రసాదాన్ని, స్వామివారి మెమోంటోను అందజేశారు.

# ఇంటర్ నెట్ లేక నిలిచిన పెంక్షన్‌న్లు ఇబ్బందులు ఎదుర్కుంటున్న వృద్దులు

కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిది జ్యోతీ నగర్ వద్ద అదికారులు వృద్దులకు, వికలాంగులకు, వితంతువు లకు ప్రతి నెల 1 వ తేది నుండి 5 వ తేది వరకు అందిస్తున్న పెంక్షన్ పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దింతో లబ్ది దారులు వార్డు కార్యలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం వార్డు కార్యలయంలో చేపట్టిన పెంక్షన్ పంపిణీలో ట్యాబ్‌లో ఇంటర్ నెట్ బ్యాలన్స్ లేకపోవటంతో పెంక్షన్ పంపిణీ నిలిచి పోయింది. దింతో లబ్దిదారులు ఉదయం నుండి సాయంత్రం వరకు వార్డు కార్యలయం అవరణలోనే వేచి ఉన్నారు. ప్రతి నెల ఇదే సమస్యను ఎదుర్కుంటు న్నామని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు తెలియజేసిన వారు స్పందించటం లేదని సిబ్బంది అంటున్నారు.

# సామాజిక చైతన్యమే మేజిక్ ధ్యేయం

## సందేశాత్మక వినోదంతో సామాజిక ప్రయోజనం

కాకినాడ : సామాజిక చైతన్యం మ్యాజిక్ ధ్యేయం అని పలువురు ప్రముఖులు మేధావులు మెజీషియన్లు పేర్కొన్నారు కాకినాడలోని రామ్ కోశా కల్యాణ మండపంలో జరిగిన మెజీషియన్ అసోసియేషన్ మినీ మహాసభలో పలువురు ప్రసంగించారు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలే గాక మేధస్సును పెంపొందించే మ్యాజిక్ అంశాలను నేర్పే ఉపాధ్యాయులు మ్యాజిక్ లో రాణించడం ఎంతో ముదావహం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వంచే గుర్తించబడిన సంఘం వ్యవస్థాపకులు శ్యామ్, రమణ లను అతిధులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ సుధీర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని మ్యాజిక్ ద్వారా అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సుధీర్ తో పాటు కాకినాడ శ్రీనివాస్ ,రమణ ,భీమన్న ,రమణ సి సి ఆర్ డి.ప్రసాద్ స్టేట్ అవార్డు గ్రహీత సాయిరాం రిటైర్డ్ డీఈవో భీమన్న ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

తాళ్లరేవు: జి.మల్లవరానికి చెందిన యువతిని వేధిస్తున్న జి కలవల చిన్నబాబుపై నిర్భయ కేసు నమోదుచేసినట్లు కోరంగి ఎఎస్ఐ టి.వి. సుబ్బారావుతెలిపారు. గొర్రిపూడి గ్రామానికి చెందిన కలవల చినబాబు, గుండేపల్లి లక్ష్మణకుమార్‌లు సీలింగ్ వర్క్‌చేస్తు పి మల్లవరంలో లక్ష్మణకుమార్ మరదలు చినబాబుకు పరిచయం అయ్యిందన్నారు. ఈ నేపథ్యంలో ఆమెను సొల్లంగి తీసుకువెళ్ళి సెల్‌ఫోన్‌లో చిత్రాలు తీసారన్నారు. అప్పటి నుండి డబ్బుకోసం యువతిని బెదరిస్తున్నాడన్నారు. ఈ మెరకు ఆ యువతి కోరంగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయడంతో కేసు నమోదుచేయడం జరిగిందన్నారు.

# మహనీయులకు ఘన నివాళి



యానాం: నియోజకవర్గంలోని ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంగళవారం ఉదయం జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీ చిల్డ్రన్ పార్కులోని నిలువెత్తు గాంధీ కాంస్య విగ్రహానికి, ఫెర్రీరోడ్డులో ఎంజిజి బాలుర హైస్కూలులో టంగుటూరి ప్రకాంశం పంతుల ప్రభుత్వం జూనియర్ కళశాలలోని గాంధీ విగ్రహాలకు, వైఎస్ఆర్ బోటానికల్ గార్డెన్‌లోని 32 అడుగుల గాంధీ విగ్రహానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావులు పూలమాలలువేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ కాంసెట్టి వరప్రసాద్ నాయుడు జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కామరాజునాడర్ వర్ధంతి సందర్భంగా ఫెర్రీరోడ్డులోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా జాతిపిత బాపూజీ 150వ జయంతి వేడుకలు



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో పలు వార్డులలో జాతిపిత మహాత్మాగాంధీ 150 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాపూజీ విగ్రాహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంకోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అహింసా మార్గంద్వారా దేశానికి స్వాతంత్ర్యం సముపార్జనలో ఆయన చేసిన సేవలను దేశం ఎన్నటికీ మరువలేదని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధపార్టీ నాయకులు, అహింసావాదులు, తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా కార్యాలయంలో.........**వైకాపా గాజువాక సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా నాగిరెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్గించి, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు బాపూజీ అనిఅన్నారు.

అహింసాయే పరమధర్మమని దేశానికి చాటిన మహావ్యక్తి గాంధీజీ అని అన్నారు. అయన అడుగుజాడలలో మనమంద ్రరం నడవాలని సూచించారు. ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజాన వెంకటరావు, కొయ్యభారతి, కటికల కల్పన, ధర్మాల శ్రీను, మొల్లిచిన్న, చిత్రాడ వెంకట రమణ, ఇల్లపు ప్రసాద్, కాకి నిర్మలరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 150వ గాంధీ జయంతి వేడుకలు









అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో స్దానిక పంచాయతీ ఆవరణలో గల మినీ పార్క్ నందు ఉన్న గాంధీ విగ్రహనికి 150వ గాంధీ జయంతిని పురష్కరించుకొని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మండల తహశీల్దారు శ్రీమతి సుజాత ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్యనారాయణ, పంచాయతీ మాజీ సర్పంచి రాజాల. గంగాభవాణి, రాజాల.చిట్టిబాబు, టౌన్ టీడీపీ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, నరహరశెట్టి. సూర్యప్రకాష్, మడ్డు.వీరబాబు, పలివెల.సతీష్ తదితరులు గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా స్దానిక రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ప్రెసిడెంట్ రవి మాష్టారు సెక్రటరీ సరమర్ల.మధుబాబు లెక్చరర్ గంటసాల. వెంకట్ తదితరులు గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే స్దానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు స్దానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహనికి పార్టీ అధ్యక్షుడు రాయవరపు. భాస్కరరావు అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి. అప్పారావు పార్టీ కో-ఆర్డినేటర్ బిఎస్వీ ప్రసాద్, బత్తుల. రవికుమార్, ఆశిన.శ్రీనివాస్, బొబ్బిలి.వెంకన్న, గణేషుల .లక్ష్మణస్వామి, తాటిపాక.కృష్ణ, ధారా.రమణ, బండారు. అర్జునరావు, ఆర్లె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ....

కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిది పార్వతి నగర్ వద్ద సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ 150 జయంతి వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితిగా విశాఖ నగర వైస్సార్సీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ పాల్గొన్నారు. బర్కత్ అలీ సమక్షంలో కమిటీ సభ్యులు గాంధీ విగ్రహంకు పూలదండలు వేసి నివాళులర్పించారు. బాబు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్బంగా ఆయన కోరారు . అనంతరం చిన్నారులకు మిఠాయిలు అందజేశారు . ఈ కార్యక్రమంలో షఫీ.రామారావు. రామలక్ష్మి. ఆదిలక్ష్మి. సత్య. తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం
పర్యావరణ అటవీ మరియు
వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ


భారత ప్రభుత్వం
నవీన మరియు రెన్యుబుల్
ఎనర్జీ మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం
పెట్రోలియం మరియు
సహజవాయు మంత్రిత్వ శాఖ

# ప్రధానమంత్రి
# నరేంద్ర మోడీకి
## భారతదేశము శుభాకాంక్షలు తెలుపుతుంది

ఐక్యరాజ సమితి పర్యావరణ కార్యక్రమము
ఆయనను
ఐక్యరాజ్య సమితి యొక్క అత్యుత్తమ పర్యావరణ
అవార్డుతో
గౌరవిస్తుంది

CHAMPIONS OF THE EARTH | UN environment United Nations Environment Programme



# 'పృథ్వి యొక్క విజేతలు'

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలసీ నాయకత్వపు విభాగములో తన ఉత్తమ నాయకత్వపు లక్షణాలతో పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ మార్పులను నియంత్రించుటలో విజయం సాధించినందుకు ఆయన గుర్తింపును సాధించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ & పర్యావరణ పరిరక్షణ : కలలు, కార్యక్రమాలు & ఆచరణలు

**అంతర్జాతీయ సౌర సంబంధాలు**
భారతదేశం సౌర విద్యుచ్ఛక్తి ద్వారా వాతావరణ మార్పులను నియంత్రించుటలో ప్రపంచ వ్యాప్త దేశాలతో కలిసి పనిచేస్తుంది.

**భారతదేశంలో ప్లాస్టిక్ వాడకపు నివారణ ప్లాస్టిక్ వాడకము నియంత్రణపై భారత ప్రభుత్వపు చొరవ ఐక్యరాజ్య సమితి మన్ననలు పొందింది.**

**గుజరాత్ ముఖ్యమంత్రిగా పర్యావరణ సంరక్షణకు తన పాత్ర**
- నీటి భద్రత కల్పనకై నీటి వనరుల పరిరక్షణ దిశగా చొరవ
- బహుళ - ప్రయోగాత్మక పద్ధతులు అహ్మదాబాద్‌లో కాలుష్యాన్ని భారీ స్థాయిలో తగ్గించింది.
- ప్రొ- ఎన్విరాన్‌మెంట్ పాలసీలు గుజరాత్‌ను రెన్యుబుల్ ఎనర్జీ ఉత్పాదనకై ఒక స్థావరంగా మలచింది.

**భారతదేశపు ప్రయత్నాలు మరియు నాయకత్వము సిఓపి 21 సమయంలో ప్రపంచవ్యాప్తగా కొనియాడబడ్డాయి.**

**రెన్యువల్ ఎనర్జీ**
ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశము రెన్యువల్ వనరుల ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటలో కనివినీ ఎరుగని వృద్ధిని నమోదు చేసుకుంది.

వాతావరణ మార్పుకు సంబంధించి మరో అడుగు ముందుకేస్తే, పిఎమ్ మోడీ పర్యావరణ న్యాయానికి ఒక అడ్వకేట్, ఇది సమస్త మానవాళిని సరిసమానమైన బాధ్యతను గుర్తు చేస్తు రానున్న తరాల వారికి స్వచ్ఛమైన మరియు పచ్చటి లోకాన్ని అందించుటలో సహకరిస్తుంది. పర్యావరణ పరిరక్షణ & వాతావరణ మార్పులపై ఆయన 2 పుస్తకాలను కూడా రచించియున్నారు.



davp 22112/13/0050/1819